


[అది సూరీడురూం. గదిమధ్యలో చెక్క కుర్చీ, కుడివైపు మూలగా టేబిల్, స్టూల్ ఎడమవైపు ట్రంక్ పెట్టె, కాంపుకాట్, పరుపు చుట్టా ఉన్నాయి. టేబిల్ మీద పుస్తకాలు, ఫ్లాస్క్, అరటి పళ్ళు వగైరాలు ఉన్నాయి. గది గోడకి పెద్దసైజు సీతారాముల కాలెండర్. గది వెనక వైపు ద్వారం]

ప్రయోక్త: అనగనగా ఒక కోటి సూర్యప్రకాశరావు. ( తెర తొలిగింది. సూరీడు గది గుమ్మం దగ్గిరికి వచ్చాడు ) అతన్ని అందరూ సూరీడూ. . . సూరీడూ. . . అని ముద్దుగా పిలుస్తూ ఉంటారు ( సూరీడు తల పంకించాడు. గదిలోకి వచ్చాడు ). లక్షల కొద్ది లాకట్టుం ఆస్తికీ, కొద్దిపాటి స్థిరాస్తికి అతను ఏకైక వారసుడు. శ్రీ పానకాలుగారి సుపుత్రుడు. రోజుకి పది బారువుల బంగారాన్ని ప్రొడ్యూస్ చేసే శమంతక మణి లాంటి బుర్ర పానకాలుగారి కుంది. అందుకే ఆయన తన స్వగ్రామం సరిహద్దుల్నికూడా దాటకుండారుమ్మంటూ లౌక్యంగా బతికేస్తూ బోలెడంత డబ్బు కూడబెట్టేస్తున్నారు ( సూరీడు జేబు లోంచి డబ్బు తీసి లెక్క పెడతాడు )

ఆయన పల్లెలోనే ఉంటూ కొడుకుని పట్నంలో చదివిస్తున్నారు. కానీ సూరీడు గత పదేళ్ళుగా బి. ఏ. పాస్ కావడానికి తెగ ఇబ్బంది పడుతున్నాడు. అంతకీ నాలుగు యూనివర్సిటీలు మారాడు. ప్రయోజనం శూన్యం. అతని చదువు స్థాయికి దిగజారే విశ్వవిద్యాలయం ఎప్పుడు వస్తుందో, అత నెప్పుడు బి. ఏ. గట్టెక్కేస్తాడో! ( పుస్తకం చూస్తున్న సూరీడు విసుగ్గా సిగరెట్ వెలిగించాడు ). కోటికి పడగెత్తిన కోనసీమ గుండూరావుగారి కూతురు మాణిక్యాన్ని తన కోడలుగా చేసుకోవా లని పగటి కలలు కంటున్నారు పానకాలు గారు. ( సూరీడు నిర్లక్ష్యంగా పొగ వదిలాడు ). తన మేనమామ కూతురు నందివర్ధనాన్ని, గుండూరావు గారి కూతురు మాణిక్యాన్ని కాదని అర్జంట్‌గా దీపని ప్రేమించాడు సూరీడు. ( సూరీడు సీతారాముల కాలెండర్ వెనక్కి తిప్పాడు. పెద్ద 'దీపం' బొమ్మ ఉంది ). సూరీడు దీపని ప్రేమించాడు. దీపని యమర్జంట్‌గా మారేజ్ చేసుకుని తన తండ్రి చేత, మేనమామ చేత 'హన్నన్న' అంటూ ముక్కు మీద వేలు వేయించాలనుకున్నాడు. తన లవ్ మారేజికి కావలసిన ఏర్పాట్లన్నీ చకచకా చేసేస్తున్నాడు. తన ప్రేమ కథకి మంచి ముగింపు కోసం మురిసి పోతున్నాడు ( సూరీడు అద్దంలో చూసుకుంటూ తల దువ్వుకుంటున్నాడు. పౌడర్ రాస్తున్నాడు. అంతలో 'పేపర్' అంటూ 'పేపర్' గుమ్మం దగ్గర పడుతుంది. సూరీడు పేపర్ తీసుకుని పచార్లు చేస్తూ చదువు తున్నాడు).

సూరీడు: వధువు కావాలి. వధువు కావాలి. పెళ్ళి కాలేదని విచారించకండి. సులభమైన వాయిదా పద్ధతుల్లో కట్నం చెల్లించి మీకు కావలసిన వధువుల్ని పొందండి. వివరాలకు... ( పేపర్ ముడిచి ) ఛా... ఛా. . . ఆటవిక దేశం. వధువు కావాలి. వధువు కావాలి. ప్రకటనలు ఈ రాతి యుగపు కంట్రీ ఎప్పుడు సివిలైజ్ అవుతుందో తెలీదు. పత్రికా ప్రకటనలతో పెళ్ళిళ్ళు అవుతాయా? ఈ పూర్ పీపుల్స్‌కి ప్రేమించడం చేత కాదు. వీళ్ళకి పెళ్ళంటే లాటరీ! విధి...కర్మ... అదృష్టం. నుదుటి రాత. ఎడ్వంచర్స్ చేయలేరు. పాత కాలపు పద్ధతులు. ఆచారాలు. మా తాతల నాటి బావి అని ఉప్పు నీళ్ళు తాగే మనస్తత్వం. అరేంజ్డ్ మారేజస్...బార్బేరియస్. . . ఓల్డ్ బ్లడ్. కొత్త ఆలోచనలు చేయలేరు. సీ. మై కేసు. నేను ప్రేమించాను. ( గది లోకి రాబోయిన పానకాలు కొడుకు స్వగతం వింటూ గుమ్మం దగ్గరే నిలుచుంటాడు) నేను ప్రేమించాను. దీపని, ప్రేమించాను. దీపా మై లవ్. దీపా మై లైఫ్. . . నా మీద మా నాన్న, మా మామయ్యా దండ యాత్ర ప్రకటించారు. కానీ ఈ భవదీయు డికి భయం లేదు. ఎవరన్నారో తెలీదు కానీ లవ్ ఈజ్ ది బెస్ట్ కండక్టర్ ఆఫ్ లైఫ్. దీపా మై స్వీట్. దీప వాళ్ళ ఫాదర్ని పంపిస్తానంది. ఆయన ఇంకా ఎందుకు రాలేదు చెప్మా ( అంటూ గబుక్కున వెనక్కి తిరిగి తండ్రిని చూసి గుటకలు మింగుతూ ) మీరా, నాన్నా! ఎప్పుడొచ్చారు. అదేంటి ఉత్తరం పత్తరం లేకుండా వచ్చారు. కాకితో కబురంపితే మనూరికి నేనే వచ్చావాడ్నిగా.

పానకాలు: ( వెటకారంగా ) కాకితోనే కబురంపా ననుకున్నాను. కాని కాకు లిప్పుడు కావ్. కావ్ మనకుండా దీపా దీపా. అంటూ నీ ప్రేమ పురాణం వల్లె వేస్తున్నాయి.

సూరీడు: లోకులు కాకులు, నాన్నా! వాళ్ళ మాటల్ని పట్టించుకోకూడదు. ఒకసారి గాంధీ గారు ఏమన్నారో తెలుసా? ( అంటూ గాభరాగా కాలెండర్ మారుస్తాడు )

పానకాలు: తెలుసు కానీ. మాటలు దాటవేయకుండా చెప్పు. నేను విన్నది నిజమేనా?

సూరీడు: నిజం...నాన్నా ( గుటకలు మింగుతూ ) నిజం. నిజ... ని. అ— గుండూ... గుండూ రావుగారు గోదావరి దాటి కృష్ణా దాటి గుండూరావుగారు. . .

పానకాలు: ( కొడుకు మాటల్ని అందుకుంటూ ) గుండూరావుగారు వచ్చారా? వారు వచ్చారా?

సూరీడు: వారు నా రూంకి వస్తారని మీరు ఉత్తరం రాశారు. గుండూరావుగారికి బాగా మర్యాద చేయమని బేరింగ్ కవర్ రాశారు. నాకు కాబోయే మామగార్ని ఘనంగా సత్కరించా లని రోజా పండ్లు. . . ఫలహారాలు... ఫ్లాస్కు నిండా కాఫీ ఉంచడం ( టేబిల్ వైపు చూస్తాడు ), ఆయన రాకపోవడం వాటిని నేను తినలేక చావడం, డాక్టర్ బిల్లులు పెరిగాయి కాని ఆయన రాలేదు. చివరికి ఒక రోజున.—

పానకాలు: ( ఆదుర్దాగా ) వారు వచ్చారా?

సూరీడు: వచ్చారు. ( తాపీగా )షేక్ ఇస్మాయిల్... నారాయణా.

పానకాలు: వీళ్ళెవరురా. . .

సూరీడు: పండ్ల వ్యాపారి. హోటల్ యజమాని. వాళ్ళింక అప్పు ఇవ్వమని బృందగానం చేశారు. అప్పటికే నాలుగు వందలుదాటిందనీ వెంటనే డబ్బు కక్కమని నిప్పుని తొక్కకుండానే గెంతులు వేశారు. డ్యూయెట్ సాంగ్ పాడారు. అరిచారు. కరిచినంత పని చేశారు.

పానకాలు: ఓస్. అంతేగదా. . .

సూరీడు: అప్పుడు నాకు భలే కోపం, మాటలు ఏడుపూ వచ్చాయి. ఏడుపు మీ దగ్గర పనికి వస్తుందని కోపంగా నవ్వుతూ అన్నాను. రెండు రోజుల్లో డబ్బు మీ మొహాన్న కొడతానని. మీకు టెలిగ్రామ్ ఇద్దామను కుంటున్నాను. అంతలోనే మీరు వచ్చారు. మీరు... అ..అమ్మ చెప్పింది నిజమయింది నాన్నా అమ్మ. .

పానకాలు: అమ్మా ( అంటూ పొగలీసి ) మీ అమ్మ నీ కెక్కడ కనపడిందిరా.

సూరీడు: మొన్న రాత్రికలలో కనబడింది నాన్నా..

పానకాలు: సూరీడూ! నిద్రపోయే టప్పుడు కళ్ళ జోడు పెట్టుకున్నావా?

సూరీడు: నిజం నాన్నా, . అమ్మ కలలో కనబడింది. మన ఆస్తి మీద ఒట్టు. అమ్మ కలలో కనబడి 'సూరీడూ. . నువ్వు కూడా ఈ అన్యాయం చూస్తూ వూరు కుంటావా? నా వందనం అన్నయ్య కూతురు నందివర్ధనమే నీ భార్య. నువ్వు వందనం మామయ్య కూతుర్ని పెళ్ళి చేసుకోక పోతే నా ఆత్మకి శాంతి లేదన్నది.

పానకాలు: ప్చ్. ప్చ్. పాపం. అప్పుడు నువ్వేమన్నావ్.

సూరీడు: నాన్నగారి కోరిక ప్రకారం నేను గుండూ రావుగారి కూతురు మాణిక్యాన్నే పెళ్ళి చేసుకుంటాను. నాన్న నాకు కనబడే దైవం. తండ్రి అనతిని జవదాటని దేశంలో పుట్టిన ( కాలెండర్ వైపు చూస్తాడు ) నన్ను క్షమించమ్మా మామయ్య కూతుర్ని పెళ్ళి చేసుకోలేనని, కళ్ళజోడు తీసేసి పలపలా ఏడ్చేశాను.

పానకాలు: బెష్. బాగుంది. బాగుంది. ఆ తరవాత.

సూరీడు: అప్పుడు అమ్మ అంది కదా. 'ఒరేయ్ సూరీడూ! మీ నాన్న ఎవర్రా నీకు పెళ్ళి చేసేది. మా లోకంలో ఎప్పుడో నీకు నందివర్ధనానికి పెళ్ళి జరిగిపోయింది. మారేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్. మీ నాన్న, నువ్వు నా మాట కాదంటే, మీ ఇద్దరూ, మన పంచాయతీ, మన సమితి, తాలూకా, జిల్లా, రాష్ట్రం, దేశం, ఈ ప్రపంచమంతా సర్వ నాశన మవుతుంది. జాగ్రత్త' అంటూ నా చెవి మెలేసి కళ్ళెర్ర చేసింది నాన్నా.

పానకాలు: సూరీడూ! ఈ కలల కథలు కట్టి పెట్టు. నువ్వు గుండూరావుగారి ఏకైక పుత్రిక మాణిక్యాన్ని పెళ్ళి చేసుకోక తప్పదు. ఆయన ఆరు లక్షల కట్నం ఇస్తామన్నారు. పైగా ఆయన 'హరీ' అంటే ఆ ఆస్తి అంతా మనదే!

సూరీడు: డబ్బు శాశ్వతం కాదు నాన్నా. అమ్మ మామయ్య కిచ్చిన ప్రామిస్ ముఖ్యం. మాట కలకాలం నిలిచి ఉంటుంది నాన్నా.
మాణిక్యంతో నా పరిణయం
ఈ ప్రపంచానికి ప్రళయం.
నందివర్ధనంతో నా వివాహం
ఈ ప్రపంచ శాంతికి సంజీవ రత్నం!

పానకాలు: ఈ పిచ్చి పిచ్చి కవితలు కట్టి పెట్టు. నయాపైసాకూడా కట్నం ఇవ్వలేడు. ఆ వందనంగాడి కూతుర్ని నువ్వు చేసుకోవ డానికి వీలులేదు. వాడు నా బావ మరిదని చెప్పుకోవడానికే నాకు చాలా నామర్దాగా ఉంది.

సూరీడు: సారీ, నాన్నా! నేను నందివర్ధనాన్నే పెళ్ళి

చేసుకుంటాను. మాతృదేవోభవ అన్నారు. అమ్మ మాటని కలలోకూడా జవ దాటలేను డాడీ.

పాపకాలు: అంతేనంటావా. మరి ఈ దీప ప్రేమ పురాణం సంగతి ఏమిటి? దాన్నేం చేస్తావ్.

మారీడు: దీపని ప్రేమించాను. ప్రేమిస్తున్నాను. ప్రేమిస్తాను. కానీ అమ్మ ఆజ్ఞపై వంది వద్దనాన్ని పెళ్ళి చేసుకుంటున్నాను. తల్లి ఆజ్ఞపై పదునాలుగేండ్లు అరణ్యవాసం చేసిన శ్రీరాముడు మన కులదైవం నాన్నా (కాలెండర్ చూస్తాడు)

పాపకాలు: పిచ్చి పిచ్చిగా వాగకు. పెద్ద కట్నం తెస్తావని ఎంతో ఆశతో పది సంవత్సరాలుగా నిన్ను బి. ఎ. చదివిస్తున్నాను. బి. ఎ. పూర్తి చేయగానే ఇక్కడికి పంపిస్తే నువ్వు చేసే నిర్వాకం ఇదా... ఒకళ్ళని ప్రేమించావా ఇంకొకళ్ళని పెళ్ళి చేసుకుంటావా. . .

మారీడు: ఒకళ్ళని ప్రేమించి ఇంకోళ్ళని పెళ్ళి చేసుకోవడం మీరనుకున్నంత సులభం కాదు, నాన్నా!

పాపకాలు: అవునురా. చాలా కష్టం. నేను కనీసం అడ్డమైన గడ్డికూడా తినకుండా నోరు కుట్టేసుకుని నీ బాగు కోసం ఆస్తిని పోగేస్తూ నీకు ఎమ్. ఒ. లు పంపిస్తూంటే నువ్వు చేసే నిర్వాకం ఇదా. అబ్బాయ్ ఆఖరి సారి అడుగుతున్నాను. నేను చెప్పినట్లు వింటావా? లేదా? గుండూరావు గారి అమ్మాయిని చేసుకుంటావా? లేదా?

మారీడు: సారీ డాడీ. మాతృదేవోభవ! శ్రీరాముని అడుగుజాడలే నాకు శరణ్యం.

పాపకాలు: అంతేనంటావా. అయితే జాగ్రత్తగా విను. ఈ రోజు నుంచి నీకూ నాకూ ఎటువంటి సంబంధం లేదు. నీకు తండ్రి లేడు. నాకు కొడుకు లేడు. ఈ పాపకాలుకి కొడుకు లేడు. ఈ పాపకాలుకి కొడుకు లేడు. లేడు. నా ఆస్తినంతా ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్‌కి రాసిపారేస్తాను. ఆదాయపు పన్ను కట్టలేని వాళ్ళ ఖాతాలకి జమ చేయమని రాసి పారేస్తాను (అంటూ గుమ్మం దగ్గరికి వెళ్తాడు)

మారీడు : (అయిష్టంగా ఫాలో అవుతూ) నాన్నా, ఇది అన్యాయం. దారుణం, ఘోరం. ఇంత హఠాత్తుగా మీకూ నాకూ సంబంధం లేదంటే ఎలా? లక్షాధికారి శ్రీ పాపకాలుగారి కొడుకు హోదాలో నేను చాలా అప్పులు చేశాను. ఆ బాకీలు తీర్చి వెళ్ళమన్నవాళ్ళు వదులు, నాన్నా.

పాపకాలు : వదులుతానురా. వదులుతాను. నీ ఆట కట్టిస్తాను. నువ్వు దీపని ఎలా ప్రేమిస్తావో (కాలెండర్ చూస్తాడు), ఈ దీపని ఎలా ప్రేమిస్తావో, ఆ బికారి కూతురు వందివర్ధనాన్ని ఎలా పెళ్ళిచేసుకుంటావో చూస్తానురా (అంటూ వెళ్తాడు.)

మారీడు : వెళ్ళిపోతున్నారా, నాన్నా. వెళ్ళిపోతున్నారా. పున్నామ నరకం నుంచి తప్పించే ఈ నువు త్రుడ్ని వదిలి వెళ్ళిపోతున్నారా. ఎంత దూరం వెళ్తారు? మీరు నైతికత నీ ఎలా దాట



ఉదయం

ఫోటో—బి. శ్రీశైలం (సికిందరాబాదు)

గలరో చూస్తాను. వో.కే. డాడీ వో. కే. బై.. బై ...టా ... టా ... (అంటూ గుమ్మం దగ్గరకి వెళ్ళి) నేను దీపని పెళ్ళిచేసుకోవాలంటే మీరు నాకు దూరంగా ఉంటేనే మంచిది. దీపా, హౌ స్వీట్ యు ఆర్? (గుమ్మంలోంచి బయటికి చూసి గబుక్కున వెనక్కి తిరిగి) వో ... మై గాడ్! మామయ్య వస్తున్నాడు. వందనం మామయ్య వస్తున్నాడు. ఈ శని పీనుగ తొందరగా వదలడు. వాట్ టు డూ ... (అంటూ పచార్లు చేస్తూ జుత్తుని మొహంపైకి లాక్కుని ఏదో ఆలోచన వచ్చిన వాడిలా చిటికలు వేస్తాడు. అంతలో వందనం గదిలోకి వస్తాడు. ) వందనం బాబయ్యకి పీడ్కోలు. ఘనమైన వీడ్కోలు. (తాగినట్లు ఒఖినయిస్తాడు.)

వందనం: నేను బాబయ్యని కాదు. నీ మేనమామని. వందనం మామయ్యని ... తలకి ఏం రాస్తున్నావ్.

మారీడు: ఆపాయి విలువలా నా మెమరీ పవర్ పెరిగిపోతున్నదని వంపునీళ్ళు రాస్తున్నాను— బాటిల్ తెచ్చావా, బావా.

వందనం: బాటిలా, ఏమిట్రా ఈ తాగుబోతు వేషాలు...


మారీడు: తాగుబోతువేషాలుకావు సుబ్బిసెట్టి వలపుల పంపులు. ఇప్పుడే భవానీ శంకరుడు వచ్చాడు. బీర్ తెచ్చాడు. ఒట్టి కంత్రీ సరుకు. ఇప్పుడిప్పుడే కిక్ స్టార్ట్ అయింది.

వందనం: పిచ్చి పిచ్చి వేషాలు వేయకు, మారీడూ. నీ పేపర్ని పెవుకిలో పాపలాకి అమ్ముతాను.

మారీడు: ఏంటంత కోపం, సారంగధరా. నిన్ను పరిణయ మాడమన్నానా? నేను గుండూరావుగారి కూతుర్నే పెళ్ళిచేసుకుంటాను.

వందనం: గుండూరావుగారి కూతురా?

మారీడు: అవును—గుండూరావుగారి కూతుర్నే.



కాకుటూరు నాగరాజ రావు

# తప్పులెన్నువారు

సముద్రం ఒడ్డున ఒక వ్యక్తి నిలబడి సముద్రం వైపు చూస్తున్నాడు. ఇంతలో సముద్రంలో మనుష్యులతో నిండి ఉన్న పడవ మునిగిపోవడం గమనించాడు "అయ్యో! ఎంత ఘోరం జరిగింది. ఆ పడవలో ఎవడో ఒకడు పాపి ఉంటే ఉంటాడు. ఆ ఒక్క పాపివల్ల పడవలోని మనుష్యులు అందరూ నీటిలో మునిగిపోయి ఉన్నారు" అని కోపంతో అనుకోవడం ప్రారంభించాడు.

ఆ వ్యక్తి అలా అనుకొంటూ ఉండగా అక్కడే దగ్గరలో ఉన్న గండు చీమల పుట్టలో నుంచి గండు చీమలు పోతూ ఉన్నాయి. అందులో ఒక చీమ ఆ వ్యక్తి పాదాన్ని చురుక్కుమని కుట్టింది. వెంటనే ఆ వ్యక్తికి కోపం వచ్చి, బాధ భరించలేక దగ్గరలో ఉన్న గండు చీమలను అన్నింటినీ తన శక్తికొద్దీ కాలితో నలిపి వేయడం ప్రారంభించాడు.

అప్పుడు విధాత ప్రత్యక్షమయి ఆ వ్యక్తితో, "బాబూ! నిన్ను కుట్టింది ఒక్క చీమే కదా? మరి గండు చీమలని అన్నిటినీ కాలితో నలిపివేసి చంపుతున్నావేమిటి? ఒక్క పాపి వల్ల పడవ మునిగిపోవడం చూచి కోపం వచ్చిందే? ఒక్క చీమ చేసిన పని వల్ల అన్ని చీమలూ చనిపోతున్నాయని కోపం రావడం లేదా?" అన్నాడు.

ఆ వ్యక్తి సిగ్గుతో తల వంచుకొన్నాడు. 'తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు' అని చెబుతుంది ఈ కథ.

*

వందనం: అయితే నేను విన్నది నిజమేనన్న మాట. ఎంత మోసం ... ఎంత మోసం ... మా అమ్మ నా కిచ్చిన మాటని కాదని డబ్బుకోసం ఆ మాణిక్యాన్ని పెళ్ళిచేసుకుంటావా? మా నందివర్ధనాన్ని చేసుకుంటావని ఎంతో ఆశతో వచ్చాను.

సూరీడు: ఈ సూరీడు ఎల్లవేళలా గుండూరావుగారి ఆస్తి నే ప్రేమిస్తున్నాడు. మాణిక్యాన్నే పెళ్ళి చేసుకుంటాడు.

వందనం: కర్తిలేని ఈ మోసాన్ని నేను భరించలేను, సూరీడూ... మా అమ్మాయే తన కోడలని మీ అమ్మ చాలాసార్లు అంది. గుర్తుందా నందివర్ధనాన్ని అన్యాయం చేయకురా ...

సూరీడు: పిచ్చి బాబయ్యా ... పోయిన వాళ్ళకోసం బతికున్న వాళ్ళ జీవితాలు నాశనం చేసుకుంటావా? మా నాన్న నాకు కనబడే దైవం. ఏ లివింగ్ డెవిల్. మా అమ్మ నన్ను కని కన్ను మూసింది. మా నాన్న బ్లాక్‌లో కొన్న పాలడబ్బాలతో నన్ను పెంచి పెద్ద చేశారు. పిలిస్తే పలికే దైవం మా నాన్న ... ఇంతకీ బాటిల్ తెచ్చావా లేదా?

వందనం: పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే నీ తలని కొబ్బరి కోరినట్లు కోరేస్తాను. ఆ గుండూరావుగారి డబ్బుకీ, బ్రాందీ నీళ్ళకీ కక్కుర్తిపడి యువ వాళ్ళందర్నీ కాదంటావా?

సూరీడు: సారీ ... సారూ ... బుద్ధిలేనిదే బతక లేను. నువ్వు బీదదానివి. బుద్ధిలేవు. మాణిక్యం పది లక్షల ఆస్తి తెస్తుంది. కాబరే డాన్సులు ... వెట్ పార్టీలు (అంటూ కుర్చీలో కూలబడి గాలిలో చేతు లూపుతూ ఉంటాడు.)

వందనం: సూరీడు ... సూరీడూ ... ఈ తాగుడు ఎప్పుడు నేర్చుకున్నావురా ... సూరీడూ ... సూరీడూ.

సూరీడు: దిగిరాను. దిగిరాను, ఈ దేశపు వస్తువుల ధరల్లా హాయిగా ఆకాశంలో తేలిపోతున్నాను. నన్ను నువ్వు క్రిందికి దించలేవు. ఐ వాంట్ ఫారిన్ లిక్కర్ ... ప్లస్ పల్లెటూరి అమ్మాయి. మైనస్ దుస్తులు. దెన్ డాన్స్... ఒరేయ్, మామా, అందుకో హార్మోనియం.

వందనం: ఛీ... ఛీ . వెధవపీనుగా. మా నందివర్ధనానికి పెద్ద గండం తప్పిపోయింది. నీ వెంట బడుద్దాయికీ, చదువూ సంధ్యాలేని బడ్డి వెధవకి, తాగుబోతు పిచ్చి పీనుక్కి మా అమ్మాయి నివ్వాలనుకోవడమే నా బుద్ధి తక్కువ. అయినా నువ్వు ఆ గుండూరావుగారి కూతుర్ని ఎలా పెళ్ళి చేసుకుంటావో చూస్తాను ... చూస్తాను (అంటూ విసవిసా వెళ్ళిపోతాడు.)

సూరీడు: థాంక్యూ, అంకుల్ ... థాంక్యూ ... సూరీడు ది గ్రేట్ ఆడుతున్న నాటకం సక్సెస్. నా దీప ... నాకు దక్కుతుంది. దీప ఫాదర్ కుబేరరావుగారు ఇంకా ఎందుకు రాలేదుచెప్మా (అంటూ లేస్తాడు

(అంతలో గుండూరావు గుమ్మం దగ్గర

(ప్రత్యక్ష మవుతారు. )

గుండూరావు: కోటి సూర్య ప్రకాశరావుగారి రూమ్ ఇదేనాండీ.

మూరీడు: అవునండి. పీ దెవడురా, బాబూ ...

గుండూరావు: (లోపలికి వస్తూ ) పొనకాలు గారి ఒబ్బాయి... మూరీడూ అనిపిలుస్తూ ఉంటారు. వారు ...

మూరీడు: నేనే ఆ మూరీడ్ని ... తమరు ...

గుండూరావు: మీా నాన్నగారు చెప్పే ఉంటారు. నా పేరు గుండూరావుగారు. నేను గోదావరి దాటి, కృష్ణ దాటి వచ్చాను. తమలాంటి యోగ్యుల్ని అల్లుడిగా చేసుకోవాలనే ఆశతో వచ్చాను.

మూరీడు: ప్రాారా, సార్ ... ప్రాారా, సార్ ...

గుండూరావు: నా పేరు ప్రాారా కాదు ... ఇస్మాయిల్ కాదు. నా పేరు గుండూరావుగారు. నేను గోదావరి దాటి, కృష్ణ దాటి వచ్చాను.

మూరీడు: (కుర్చీ జరుపుతూ ) కూర్చోండి, సార్. కూర్చోండి, సార్... ఈ కుర్చీలో నల్లులవల్ల పెద్ద ప్రమాదం లేకపోయినా ఆ మేకులే కొంచెం ఇబ్బందిగా ఉంటాయి ( మూరీడు స్టూల్‌ని కుర్చీ ముందు వేసి దానిపై ఫ్లాస్క్, అరటి పళ్ళు, పెద్ద టిఫిన్ పొట్లం పెడతాడు.)

గుండూరావు: మేకులా!

మూరీడు: మా నాన్నగారికి చాలా సార్లు చెప్పాను, సార్, వేంకటేశ్వరగుప్తా దగ్గర కుర్చీలు అద్దెకు తేవద్దని. కాని ఆయన నా మాట వినరు. రెంట్ తక్కువని అక్కడే తెస్తారు. ఈ కుర్చీలో కూర్చుని మీా లాంటి గౌరవ నీయులు పడే ఇబ్బంది చూస్తుంటే నాకు గ్లిసన్ లేకుండా ఏడుపు వస్తుంది. కాని పెద్దల ముందు ఏడవడం సభ్యత కాదని పూరుకుంటాను. మీారు చాలా కష్టపడి గోదావరి దాటి, కృష్ణ దాటి వచ్చారు. టిఫిన్ తీసుకోండి.

గుండూరావు: ( గొంతు సవరించుకుంటూ స్టూల్ మీాది వస్తువుల్ని, కుర్చీని మార్చి మార్చి చూస్తాడు. )

మూరీడు: టిఫిన్, కాఫీ తీసుకోండి, సార్. చల్లారి పోతాయి. ఈ రోజు హోటల్‌కి సెలవని నిన్ననే తీసుకున్నాను.

గుండూరావు: ( నదిని, మూరీడ్ని చూస్తూనే ఉంటాడు ) నిన్నటి కాఫీనా?

మూరీడు: నిన్న గాక మొన్న మా మామయ్యగారు వచ్చారు. ఏదీ—నాకు కాళ్ళు కడిగి కన్యాదానం చేసిన మామగారు వచ్చారు. మర్యాదగా వారిని కూర్చోమన్నాను. వారు కూర్చున్న క్షణం లోనే నల్లులు కుడుతున్నాయని లేవ బోయారు. కాని లేవలేక పోయారు. ఆయనకి కీళ్ళ వాతమున్న విషయం యథార్థమైనా ఆయన లేవలేక పోవడానికి కారణం ...

గుండూరావు: కారణం...

మూరీడు: మేకులు. ఈ కుర్చీ మేకులు ఆయన పంచెని ముద్దే...




మగధ దేశపు రాజు జయదేవుడు శత్రు దేశంపై రెండుసార్లు దండెత్తి అపజయాన్నే పొందాడు. మూడోసారి యుద్దానికి అన్ని సన్నాహాలూ జరిగాక జయదేవుడు హఠాత్తుగా యుద్ధాన్ని విరమించుకున్నాడు.

యుద్ధంలో తిరిగి తనకి అపజయం సంభవిస్తుందేమోనని శంకిస్తూ రాజు యుద్ధాన్ని విరమించుకున్నాడని గ్రహిం చిన మంత్రి, "మహారాజా! తమరు అన్యథా భావించనంటే ఓ విషయం మనవి చేస్తాను" అన్నాడు వినయంగా.

"అలాగే! చెప్పండి."

"మహారాజా! బంతిని నేలకేసి కొడితే తిరిగి పైకి ఎగురుతుంది అదే విధంగా కార్యసాధకుడు ఓడిపోయినా ఉత్సాహాన్ని పుంజుకుని గెలుపును సాధిస్తాడు అదే మట్టి ముద్దయితే నేలకి కరుచుకు పోతుంది. పతనమై మళ్ళీ లేవలేక మట్టి ముద్దలా ఉండటం అల్పుడి లక్షణం."

మంత్రి మాటలు రాజు మనసులో బాగా నాటుకున్నాయి వెంటనే యుద్ధానికి బయలుదేరాడు. ఈ సారి యుద్ధంలో గెలుపు జయదేవుడిదే అయింది.

*

గుండూరావు: ( గబుక్కున ) బాబూ, నువ్వు రేపల్లె తాలూకా అరవై ఎకరాల భూస్వామి పానకాలు గారి కుమారు లేనా?

సూరీడు: అక్షరాలా. కాకపోతే చిన్న సవరణ. రేపల్లె తాలూకా వంద ఎకరాల తేగల తోటం భూస్వామి శ్రీ పానకాలుగారి అబ్బాయిని.

గుండూరావు: తేగల తోటలా?

సూరీడు: అవునండి. అందులో ఎనభై ఎకరాలు తాకట్టు ఆస్తి. ఇరవై ఎకరాలు మా మామ గారిచ్చారు.

గుండూరావు: మామగారా! బాబూ నీ కిదివరకే పెళ్ళయిందా?

సూరీడు: అయిందండీ. ఒక భార్యా, నలుగురు పిల్లలు.

గుండూరావు: నలుగురు పిల్లలా?

సూరీడు: నా క్కాదండీ. నా భార్యకి నలుగురు పిల్లలు. అందుకే విడాకు లిసు న్నాను. పెద్ద వారు—మీరు గోదావరి దాటి కృష్ణా దాటి వచ్చారు. ఇంకా నిలుచునే ఉన్నారు. కూర్చోండి సార్. కైమా పకోడీలు తింటూ తీరిగ్గా మాట్లాడు కుందాం.

గుండూరావు: విడాకులకేసా? నా కీ విషయం పెళ్ళిళ్ళ పేరయ్య చెప్పలేదే. మీనాన్నకూడా చెప్పలేదే. ఎంత మోసం. ఎంత దగా. కల్తీ లేని ఎంత మోసం. అనవసరంగా ఈ బోడి సంబంధం కోసం గోదావరి దాటి, కృష్ణా దాటి వచ్చానే! ( అంటూ అరటిపళ్ళు తన సంచీలో వేసు కుంటాడు. సూరీడు పకోడీల పొట్లం ఆయన సంచీలో పెడుతూ )

సూరీడు: నేను విడోనే. బోడినే. మీరుతలుచుకుంటే మళ్ళీ మామూలు మగవాడిని అవుతాను. నేను మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని పగటి కలలు కంటున్నాను.


గుండూరావు: పగటి కలలా! ( అంటూ ఫ్లాస్క్‌ని భుజానికి తగిలిస్తాడు. )

సూరీడు: అవును, మామయ్యగారూ. పగటి వేళ నిద్ర మాత్రలు మింగి చాలా కష్టపడి నిద్ర పోతూ కలలు కంటున్నాను. మీ అమ్మాయి మాణిక్యమే నా భార్య. నా సెకండ్ వైఫ్.

గుండూరావు: ఛట్. పిచ్చి పిచ్చిగా వాగకు. నే నెవర్ననుకున్నావ్?

సూరీడు: మా లాంటి మనిషి అనుకున్నాను, సార్. అందుకే మామగారూ అని పిలుస్తున్నాను.

గుండూరావు: ఏడవలేక పోయావ్. ఈ సారి మామ గారూ అంటే నీ నాలికని కత్తిరించి స్టాంపులు అతికించుకోవడానికి ఉపయోగిస్తాను. నే నెవర్ననుకుంటున్నావ్? గుండూరావుని... కోటీశ్వరుణ్ని. గోదావరి దాటి, కృష్ణా దాటి వంద రూపాయలు తగలేసుకున్నాను. చూస్తాను. నా చేత వంద రూపాయలు ఖర్చు చేయిస్తారా? చూస్తాను. నీ కెవరు పిల్ల నిస్తారో చూస్తాను. అనవసరంగా గోదావరి దాటి, కృష్ణా దాటి ( గుమ్మం దగ్గరకి వెళతాడు. సూరీడు ఆయన్ని ఫాలో



అవుతూ ఫ్లాస్క్‌ని తీసుకుంటాడు. గుండూరావు వెళ్ళిపోయాడు ).

సూరీడు: ( కుర్చీలో కూర్చుని ) సూరీడూ, నీ తెలివి తేటలు అమోఘం—ఇవే మా జేజేలు. నీ బుర్ర ఎంత క్విక్‌గా పని చేస్తున్నది. ఆల్ ఇండియా రేడియోలో చెబుతాను . దీప నీదే. ది గ్రేట్ సూరీడిదే దీప. దీపా మై లవ్. దీపా మై కిస్. దీపా మై డార్లింగ్.

గుమ్మం దగ్గర కుచేలరావు: బాబూ!

సూరీడు: ( వినిపించుకోకుండా ) అరేయ్ సూరీడూ, నీ అంతటి బ్రేవ్ ప్రేమికు డీ ప్రపంచంలో పుట్టడు. అంగ్ల్రీ అవ్వాయి చువ్వాయిల్లా ఆకాశంలోకిపంపించేస్తున్నావ్. నువ్వు దీపని పెళ్ళి చేసుకోగానే వీళ్ళందరూ ఏడ్చేసి మిరియాల కషాయం తాగేస్తారు. బ్రేవో. బ్రేవో. ది గ్రేట్ సూరీడూ.

కుచేలరావు: అబ్బాయిగారూ. . . అబ్బాయిగారూ.

సూరీడు: ( విసుగ్గా ) ఏం కావాలి? బస్ స్టాండ్‌లో పర్సు పోయిందా? చార్జీలకి డబ్బులు కావాలా? తిరుపతి వెళుతున్నావా? చందా కావాలా? మీ ఇళ్ళు తగలడ్డాయా? వరదల్లో మునిగి పోయాయా? చూడబోతే పెద్దమనిషిలా ఉన్నావు. అడుక్కు తినడానికి సిగ్గు లేదూ.

కుచేలరావు: ( లోపలికి వస్తూ ) క్షమించండి. మీ రెవరో నాకు తెలీదు. నా పేరు కుచేలరావు. సూరీడుగారితో మాట్లాడాలి.

సూరీడు: ( నోరు తెరిచి ) నేనే ఆ సూరీడ్ని. ( లెంపలు వేసుకుని గుంజీలు తీస్తూ ) నన్ను క్షమించండి, సార్.

కుచేలరావు: ఏమిటయ్యా ఆ కంగారు. నేను దీప తండ్రిని. మీ రిద్దరూ ప్రేమించుకున్నట్టు దీప చెప్పింది. పెళ్ళి విషయాలు మాట్లాడా లని వచ్చాను.

( సూరీడు గబగబా వీధి తలుపులు వేస్తాడు ).

కుచేలరావు: బాబూ, తలుపు లెందుకు వేస్తావ్. నేను విలన్‌ని కాదు. మీ పెళ్ళి నా కిష్టమే. ఎప్పుడూ క్యాంపుల్లో ఉండటం వల్ల నిన్ను చూడలేదు.

సూరీడు: సారీ, సార్. మీరు దీప ఫాదరని తెలీక ఏవేవో కూశాను. మీ కాళ్ళ మీద పడితే గాని నాకు మనశ్శాంతి ఉండదు. తలుపులు తెరిచి ఉంచితే అడ్డమైన వాళ్ళు వచ్చి నా ధ్యానాన్ని భంగపరుస్తారు ( అంటూనే సాష్టాంగ నమస్కారం పెడతాడు ).

కుచేలరావు: బాబూ, మరీ అంత బలంగా పాదాలు నొక్కకు, పడగలను. హవాయ్ చెప్పల్స్‌కి పెట్టినపిన్నీసుగుచ్చుకుంటాయ్—జాగ్రత్త... ఏం వినయం ... ఏం వినయం .... బ్రిటిష్ కాలంలో చూశాను. మళ్ళీ ఇప్పుడు చూస్తున్నా నీ విధేయతని.

సూరీడు: ( లేస్తూ ) సార్ ... మీరు బాగా జోక్స్ కట్ చేస్తారు. దీపకన్నా జాలీగా మాట్లాడు తున్నారు. కూర్చోండి ( అంటూ కుర్చీ దులిపి పిన్నీసు గుచ్చుకున్న చేతివేళ్ళని నోట్లో పెట్టుకుంటాడు ).

కుచేలరావు: ( కూర్చుని ) నిన్ను చూస్తుంటే నా కెంతో ఇదిగా ఉంది. ఆ ఇది ఏదంటే చెప్పలేను. నిన్ను గన్న పుణ్య దంపతులు ఎవరు, బాబూ ...

సూరీడు: మా అమ్మగారు లేరు.

కుచేలరావు: ( నెమ్మదిగా ) శుభం. మా అమ్మాయికి అత్తపోరు లేదు.


సూరీడు: మా నాన్నగారి పేరు పానకాలరావు. ఆరు లకారాల ఆస్తి ఉంది.

కుచేలరావు: వెరీగుడ్ ... బ్లాక్,వైట్ కలుపుకునా?

సూరీడు: క్షమించండి. చిన్న వాడిని.నా కా వివరాలు తెలీవు. ఇన్‌కమ్ టాక్స్ లెక్కల...(అంతలో వీధితలుపుమీద చప్పుడు ...సూరీడూ ... సూరీడూ ... అని కేకలు.

కుచేలరావు: ఎవరు, బాబూ పిలిచేది.

సూరీడు ... వాళ్ళు ... వాళ్ళు... దెయ్యాలు, సార్. దెయ్యాలు ... పక్క పోర్షన్‌లో కిరాయి లేకుండా ఉంటున్నాయి.అప్పుడప్పుడు బాగా తాగి రూమ్ ఎడ్రెస్ మరిచిపోయి ఈ తలు పులు తడుతూఉంటాయి. కాసేపటికి తమ తప్పు తెలుసుకుని వాలికకరుచుకుని వెళ్ళి



ముగ్గు

పోతాయి.

కుచేలరావు: ఒకసారి మందలిస్తే మంచిది కదా. ఈ న్యూసెన్స్ తప్పుతుంది (అంటూ లేస్తాడు.)

సూరీడు: సార్ ... మీరు లేవకండి. అవి దెయ్యాలు. భూతాలు ... రాక్షసులు ... పైగా తాగి ఉన్నాయి.

కుచేలరావు: నేను కాళికాదేవి భక్తుడి. శ్రీ వీరాంజనేయ స్వామి వరప్రసాదిని. నాకేం భయం లేదు. భూత, ప్రేత, పిశాచాలతో ఆడుకోవడం నా హాబీ. నేను వాటితో చెడుగుడు ఎలా ఆడ్తానో చూడు (అంటూ తలుపులు తెరుస్తాడు.) నలుగురు వ్యక్తులు రూమ్‌లోకి ప్రవేశిస్తారు. "ఈ టేబిల్ నాది, కుర్చీనాది. స్టూల్ నాది. మంచం నాది. సూరీడు షర్టు నాది. వాచీ నాది. సిగరెట్ పాకెట్‌నాది... మనీపర్స్ నాది...." అని అరుస్తూ రూంలో సామాన్లన్నీ తీసుకు పోతారు. సూరీడు పాంట్, బనీనుతో మిగులుతాడు. కుచేలరావు "ఏమిటయ్యా ఈ దౌర్జన్యం ... ఏమిటయ్యా ఈ దోపిడీ" అని అరుస్తూనే ఉంటాడు.

నాలుగు కరటాలు: ఇదిదో పిడికాదు. దౌర్జన్యం అంతకన్నా కాదు. లూటీ అసలు కానేకాదు. సూరీడూ ఏమిటలా కళ్ళప్పగించి చూస్తావ్... నువ్వు మా కివ్వ వలసిన బాకీలు మీ నాన్నగారు తీర్చనన్నారు. నీకూ ఆయనకీ సంబంధం లేదన్నారు. కోర్టుకి వెళ్ళినా లాభం లేదన్నారు. అందుకని నీ చరాస్తైనా దక్కించుకుందామని వచ్చాం టా, టా ... (అంటూ సూరీడు నెత్తిమీద జేబురుమాలు వేసి వెళ్తారు )

కుచేలరావు: ఏమిటయ్యా ఇది.

సూరీడు: పెద్ద వారు. మీకు తెలియని దేముంది? ప్రేమకి ఫలితం ఇది. నేను మీ అమ్మాయిని పెళ్ళిచేసుకోవడం మా నాన్న కిష్టం లేదు. అందుకే ఆయన అప్పుల వాళ్ళందర్నీ నా పైకి ఉసిగొల్పారు. మా నాన్న నాతో తెగతెంపులు చేసుకున్నారు.

కుచేలరావు: వాటాలూ, అవీ ... తేల్చుకున్నారా?

సూరీడు: ఇంకేం వాటాలు, సార్. ఆస్తి అంతా ఆయన స్వార్జితం.

కుచేలరావు: అయితే నీకేం ఆస్తి పాస్తులు లేవన్న మాట. నీ కింకా ఉద్యోగం రాలేదని మా అమ్మాయి చెప్పింది. చదువుని ఎంతవరకు ఉద్ధరించావ్.

సూరీడు: బి. ఏ. పూర్తి చేయడానికి గత పదేళ్ళుగా కృషి చేస్తున్నాను, సార్. అప్పటికే నాలుగు యూనివర్సిటీలు మారాను.

కుచేలరావు: శభాష్ ... చదువు శూన్యం. ఆస్తి పాస్తులు గుండుసున్నా. తిండికీ బట్టకీ లాటరీ ... ఇక ఈ ప్రేమలూ, పెళ్ళిళ్ళూ ఎందుకూ.

సూరీడు: పెద్దవారు అన్నీ తెలిసిన మీరే అలా అంటే ఎలా, సార్. దీపా, నేనూ చాలా గాఢంగా ప్రేమించుకున్నాం, సార్. మా ప్రేమని కాదనకండి, సార్. నా కాళ్ళు కడిగి కన్యాదాన ఫలితం పొందండి, సార్. మమ్మల్ని ఆశీర్వదించండి, సార్.

కుచేలరావు: ఇంకేం ఆశీర్వదించాలి. నీ కాళ్ళు నా నెత్తిమీద పెట్టుకోవాలి.

సూరీడు: నేనేం మీకు భారం కాను, సార్. దీప ఉద్యోగం చేస్తున్నది. ఇంచక్కా మేం వేరే ఉంటాం. చిలకా గోరింకల్లా హాయిగా కాలక్షేపం చేస్తాం.

కుచేలరావు: అదా నీ ఆలోచన, సూరీడూ ... భేష్! బ్రహ్మాండంగా ఉంది. ఉద్యోగం చేస్తున్న మా అమ్మాయిని వల్లో వేసుకుని ప్రేమా, దోమా, చీమా అంటూ దాన్ని రెచ్చగొట్టావ్. నీ ఆస్తిని, అంతస్తుని, దర్జాని, డాబుసరిని చూసి అది మోజు పడింది. ఈ రోజుల్లో అందరి ఆడపిల్లల్లా నీ డబ్బుని చూసి అంతస్థైన కలలు గంది. హాయిగా ఓడలాంటి కార్లలో నీతో షికారు చేయాలని ఆశపడింది. బంగళాలు, ఫ్లాట్స్, హనీమూన్‌లు—ఎన్నెన్నో వూహించింది. పిచ్చి పిల్ల—మోసపోయింది. దుక్కు తిండానికి అల్యూమినియం బొచ్చెకూడా నీ దగ్గర లేదు. ఈ విషయం తెలిస్తే దీప ఎంత వర్రీ అవుతుందో... ఐ పిటీ హర్.

సూరీడు: మమ్మల్ని అన్యాయం చేయకండి, సార్. దీప లేకుండా నేను బ్రతకలేను, సార్.

కుచేలరావు: పుత్రా, దీప లేకుండా ఎలా బతకగలవ్. నీ కిప్పుడు కావలసినది దీప ప్రేమకాదు. దీప సంపాదన.

సూరీడు: సార్, మా ప్రేమని చాలా చులకనగా చూస్తున్నారు. దీపని మనసా, వాచా ప్రేమిస్తున్నాను. దీప లేకపోతే నేను బ్రతకలేను, సార్...

కుచేలరావు: ప్రేమకి కావలసినది డబ్బు కానీ, మనసూ గ్రుడ్డూ కాదు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని వాడు ప్రేమించ కూడదు.

సూరీడు: మీరు కూడా ఇలాఅంటే నే నేమై పోవాలి. నా కేదో దోవ చూపించండి, సార్. దీప లేకుండా నేను బ్రతకలేను.

కుచేలరావు: అయితే శుభ్రంగా మా ఇంటికి వచ్చేయ్.

సూరీడు: మామయ్యగారూ, మీ రెంత మంచివారు.

కుచేలరావు: మళ్ళీ మామయ్యగారంటే నీ మూడు కిర్సనాయిల్ తో మర్దిస్తాను. నోరు మూసుకుని మా ఇంటికి రా. అడుక్కు తినడానికి అల్యూమినియం బొచ్చె ఇస్తాను.

సూరీడు: సార్.మీరు చాలా దారుణంగా మాట్లాడుతున్నారు.

కుచేలరావు: బొచ్చె వద్దా. పోనీ మా బావి చాంతాడును ఇస్తాను. ట్రంక్ రోడ్డులలో ఎనిమిదో మైలురాయి దగ్గర దెయ్యాలమర్రి చెట్టు ఉంది—చాలా హాయిగా ఉరి పోసుకో వచ్చును.

సూరీడు: మామయ్యగారూ...

కుచేలరావు: ఆ పిచ్చి కూతే మళ్ళీ కూయకు. మా దీప కేసి కాదు .... మా ఇంటి కేసి... నో నో. మా పేట కేసి చూసినా నిన్ను పోలీసులకి పట్టిస్తాను. నయాపైసా సంపాదించడం చేతకాని నీకు ప్రేమ కావాలా? పెళ్ళి కావాలా? ప్రేమా దోమా అంటూ మళ్ళీ మా అమ్మాయి వెంట పడితే నీ తోలు వలిచేస్తాను. జాగ్రత్త—బి కేర్‌ఫుల్. ( అంటూ వెళ్ళిపోతాడు )

సూరీడు: మీరు వెళ్ళి పోతున్నారా. నన్ను ఒంటరివాడ్ని చేసి మీరూ వెళ్ళి పోతున్నారా. ప్రేమించడమే నేరమా? ప్రేమించినందుకా ఈశిక్ష! నా ప్రేమ కథ తిరగబడింది—నా ప్రేమకథ తిరగబడింది. ఇక నాకే ది దారి.

తెరలో గుండూరావు: గోదారి. నేను గోదారి దాటి కృష్ణా దాటి మోసపోయాను. ఈ రెండో పెళ్ళి వాడికి మా మాణిక్యాన్ని చచ్చినా ఇవ్వను. ఆ తేగల తోట ఆసామీకి మీ అమ్మాయిని ఇస్తారా. మీ ఖర్మ. . .

వంటవాడు: అయ్యో, ఈ భూ ప్రపంచంలో సూరీడు తప్ప నీకే పెళ్ళి కొడుకు నీకు దొరకలేదా? నీకు వేరే సంబంధం దొరక లేదా? వాడు నా మేనల్లుడే. తాగుబోతు. పైగా ప్రేమ పిచ్చి. అందుకే నా చెల్లెల్ని వాడి కివ్వలేదు. ఆ తాగుబోతుకి పిల్లనిచ్చి ఏం అన్యాయం చెయ్యనా?

కుచేలరావు: నా గోత్రంలో ప్రాణం ఉండగా ఇవ్వను. తాడు బొంగరం లేని సూరీడుకి ఎవరిస్తారండీ ఈ రోజుల్లో ఆడపిల్లల కోరికలకి హద్దుల్లేవు. పైగా మొగుళ్ళకి, ఆడంబరాలకి మొగ్గుతారు. మా అమ్మాయిదీ పని చేసే ఉద్యోగం కావాలిట. లక్షాధికారిని ప్రేమిస్తున్నానని లొట్టలేస్తూ నాకు చెప్పింది. తీరా సూరీడు రూమ్‌కి పోయి విచారిస్తే అతనికి చదువు లేదు. ఉద్యోగం లేదు. ఆస్తి లేదు. తిండికీ బట్టకీ లాటరీ! ప్రేమ పిచ్చి మాత్రం ఉంది. ఈ ప్రేమ తిండీ—బట్టా—నీడా ఇవ్వదుగా. అందుకే వాడికి గుడ్‌బై చెప్పాను.

పిచకాలు: నా మాట కాదన్నందుకు మా వాడికీ ఇష్టం పడవలసినదే. పెళ్ళి కాని ఆడపిల్లలున్న తల్లి తండ్రుల్లారా మీ కిదే హెచ్చరిక ప్రేమా ప్రేమా అంటూ కలవరించే కన్యల్లారా మీ కిదే హెచ్చరిక మా సూరీడుకి ఆస్తి లేదు. చదువు లేదు. ప్రేమతో కడుపులు నింపుకుని కాపరాలు చేస్తారా! అంటూ ఇదిగో— మా సూరీడు వస్తున్నాడు.

(సూరీడు గబుక్కున బయటికి పరిగెడుతాడు.)

తెర —

*

## బాలప్రభ

# మంత్రి పదవి

అట్లూరి శరత్ బాబు-



చాలా కాలం క్రిందట కళింగ రాజ్యాన్ని ఆనంద వర్మ పరిపాలించే వాడు. ఆనంద వర్మ పరాక్రమవంతుడు ప్రతిభాశాలి. పైగా ఆయన మహా మంత్రి ఎంతో మంచి వాడు ప్రజల కష్ట సుఖాల్ని స్వయంగా విచారిస్తూ వారికేలోటు రాకుండా చూసేవాడు అటువంటి మంత్రి హఠాత్తుగా స్వర్గస్థుడవటంతో తెలివిగల బుద్ధిమంతుడైన వ్యక్తిని మంత్రిగా చేసే బాధ్యత ఆనందవర్మకు కలిగింది. అన్ని సాధారణ పరీక్షలలోను నెగ్గుతూ ముగ్గురు వ్యక్తులు సమానార్హతలు నిరూపించుకున్నారు. వారు ముగ్గురు కీర్తిపతి, రత్న పతి, సభాపతి వారిలొ ఒకరిని ప్రధానిని ఎన్నిక చేయాలని ఆనంద వర్మ ఆ ముగ్గురితో వాహ్యాళికి తోటకు వెళ్ళాడు.

ఆ తోట పక్కనే నది ప్రవహిస్తోంది. ఆ నదిలో ఏదో వస్తువు కొట్టుకు రావటం ఆనంద వర్మ కంట పడింది.

"ఆ కొట్టుకొచ్చే వస్తువు ఏమిటి" అంటూ ప్రశ్నించాడు మహారాజు.

"ఏదో పండులాగా కనిపిస్తోంది" అన్నాడు కీర్తి పతి

"అవును మహారాజా! అది మామిడి పండులా కనబడుతోంది" అన్నాడు రత్నపతి.

అయితే మూడో వాడైన సభాపతి మాత్రం వెంటనే నదిలోకి దూకి ఆ పండు వరకు ఈదుకుంటూ వెళ్ళి దాన్ని తెచ్చి మహారాజుకి అందించాడు. "మహారాజా! ఖచ్చితంగా ఇది పక్వాని కొచ్చిన మామిడి పండు బాగా రుచి కలిగి ఉంటుంది" అన్నాడు.

"మహామంత్రి నిర్ణయం మీదే రాజ్య ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కనుక ప్రతి విషయాన్ని నిర్ధారించి ఖచ్చితంగా తెల్పి చెప్పగలిగిన సునిశిత మేధా సంపన్నుడే ఆ పదవికి అర్హుడు కనుకనే సభాపతిని మహామంత్రిగా ప్రకటిస్తున్నాను" అన్నాడు ఆనందవర్మ.

సభాపతి మహామంత్రిగా ఆనంద వర్మ చాలా కాలం రాజ్యపాలన చేశాడు ప్రజలు ఏ కొరతా లేకుండా సుభిక్షంగా జీవించారు.

*